ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 29 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5

పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు

## ఉచిత సమ్మర్ క్యాంప్

పోలీసులు మీకోసంలో భాగంగా సమ్మర్ క్యాంప్ ఏర్పాటు
మే 1 నుండి 31 వరకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహణ
ఆదిలాబాద్, నార్నూర్, ఇంద్ర వెల్లి, ఇచ్చోడ 4 చోట్ల నిర్వ హించనున్న సమ్మర్ క్యాంప్
యోగ, కరాటే, పిఈటి, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలలో సమ్మ ర్ క్యాంపు నిర్వహణ
ఇక నుండి దగ్గరలో ఉన్న పోలీ సు స్టేషనలో రిజిస్ట్రేషన్
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

3

# సీనియర్‌లకు త్వరలో పార్టీ పదవులు

జెండా మోసిన కార్యకర్తలకు గుర్తింపు
పార్టీకోసం కష్టపడి పని చేస్తే ప దవులు వెతుక్కుంటూవస్తాయి
జిల్లాలో బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి చర్యలు
పార్టీకి పునర్వైభవం తీసుకు రావడమే నాయకుల ముందు న్న లక్ష్యం
కార్యకర్తల ఆవేదన అలోచన అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటాం
జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థా యి సమావేశం
టిపిసిసి ఉపాధ్యక్షులు పార్టీ పరిశీలకులు తాహెర్ బిన్ హందన్
టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిట్ల సత్య నారాయణ




**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** త్వరలో పార్టీకి సంబంధించి అన్ని పదవులు నియామక ప్రక్రియ మొదలవుతుందని, జెండా మోసిన కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని, టీపీసీసీ ఉపాధ్యక్షులు, పరిశీలకులు తాహెర్ బిన్ హందన్ అన్నా రు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇ న్చార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అధ్య క్షతన జరిగిన జిల్లా కాంగ్రెస్ పా ర్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందు గా ఈ కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రె స్ శ్రేణులచే రాజ్యాగ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఇటీవ ల జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వా రికి సంతాపంగా రెండు నిమి షాలు మౌనం పాటించి శ్రద్ధాం జలి ఘటించారు. అనంతరం తాహెర్ బిన్ హందన్ మాట్లా డుతూ కార్యకర్తలే పార్టీకి బల మన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో చరిత్ర కలిగిన పార్టీ అని దేశాని కి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తల కష్టా ల ఫలితమే నేడు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎం తో సుదీర్ఘ చరిత్ర ఉందని 192 5 లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మహాత్మా గాంధీ అధ్యక్ష పదవి చేపట్టి వంద సంవత్సరాల ఉత్సవా న్ని జరుపుకుంటున్నామన్నా రు. అందుకే జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం చేప ట్టినట్టు వివరించారు.అలాగే ఏఐసీసీ అధినేత రాహుల్ గాం ధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టి ప్రజ ల సమస్యలు తెలుసు కున్నా రన్నారు. పేద బడుగు బలహీ న వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక రాజ్యాంగాన్ని రూపొందిస్తే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ రాజ్యాంగా న్ని మార్చే కుట్ర చేస్తోందని ఆ యన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే రాజ్యంగ పరిరక్షణ ధ్యే యం గా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

..మిగతా 4లో

## మిషన్ భగీరథ నీరు నాణ్యతను పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా
దహిగూడ పంప్ హౌస్ ఆకస్మిక తనిఖీ



ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి) మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా చేసే త్రాగునీటి నాణ్య తను ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. సోమవారం ఫిప్పల్ దరి గ్రామ పంచాయితీ పరిధిలోని దహిగూడ పంప్ హౌస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు సరఫరా అవుతు న్నాయా, మోటార్లు సరిగా పనిచేస్తున్నాయా అని ఆరా తీశారు.ఈ

..మిగతా 2లో



గ్రామ రెవెన్యూ సదస్సులను

## పకడ్బందీగా నిర్వహించండి

కలెక్టర్ అభిలాష అభినవ్

2



# నిర్మల్‌లో మత్తు పదార్థాలపై ఆకస్మిక తనిఖీలు

### జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** గంజాయి మరియు డ్రగ్స్ కోసం విశ్వనాథ్ పేట, శాంతి నగర్ఎక్స్ రోడ్, చైన్ గేట్ సమీపం లో, గోల్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర లో గల పలు పాన్ దుకాణాల్లో తనిఖీలు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాలతో రాజేష్ మీన నేతృత్వం లో నాలుగు ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల విక్రయిస్తున్నారనే సమాచారంతో విస్తృత తనిఖీలు చేసారు కొన్ని చోట్ల ఓసీబీ పేపర్స్ సాధారణంగా వీటిలో గంజాయి తో చుట్టి కాల్చడానికి వాడుతారని దినిపైన విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, మాదక ద్రవ్యాల రవాణా అరికట్టి దొరికిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతామని అన్నారు. గంజాయి డ్రగ్స్ సేవించేవాళ్లపై రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ తో పాటు, అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసిన వారి సమాచారం తెలపాలని కారారుఈ తనిఖీల్లో రాజేష్ మీన నిర్మల్ పట్టణ ఇస్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్.ఎస్ఐ రవి, ప్రొబేషనరీ ఎస్ఐ జుబీర్, సుప్రియ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీరు నాణ్యతను పరిశీలించాలి

**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా ద హిగూడ పంప్ హౌస్ నుండి హత్తి గుట్ట, తిప్ప, లోహారా, ఖండాల , ఖానాపూర్, చిచ్ ధరీ , అల్లికోరి గ్రామాలకు నీటి సరఫరా జరుగుతున్నదని, వేసవి దృష్ట్యా మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోతే ప్రత్యా మ్నాయంగా రెండు బోర్ వెల్స్ మంజూరు చేస్తే మిషన్ భగీర త నీళ్లు రానప్పుడు ప్రత్యా మ్నాయం గా నీటి ఇబ్బంది ఉండదని, ఎంపిడిఓ, ఏఈఈ ఆర్ డబ్లు ఎస్ కలెక్టర్ కు విన్న వించారు.పంచాయితీ ద్వారా గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతు న్నదని అన్నారు. యశ్వంత్ గూడ, రాజుగూడ, లోహరా బోర్ వెల్ ఏర్పాటు చేయుటకు మంజూరు చేయాలని తెలప గా జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంత రం పంప్ హౌస్ లో ఏర్పాటు చేసిన రిజిష్టర్ లో వాటర్ కు సంబంధించిన వివరాల నమో దును పరిశీ లించారు.కలెక్టర్ వెంట ఎంపి డిఓ నాగేశ్వర్ రావు, మిషన్ భగీరథ ఏ ఈ ఆర్ డబ్లు ఎస్ ఆదిత్య, ఖండా ల పంచాయితి సెక్రటరీ అనిల్, తదితరులు ఉన్నారు.

### ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి

# ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ

**బాధితుల ఫిర్యాదులను స్వీక రించి, అధికారులకు ఫోన్ ద్వా రా సూచనలు ఇచ్చిన జిల్లా ఎ స్పీ**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే**

**15 ఫిర్యాదుల స్వీకరణ, పరి ష్కారానికి అధికారులకు వెంట నే ఆదేశాలు జారీ**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ప్రజలు, సుదూర ప్రాంతాల వారు జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కా ర్యాలయంలో సమస్యల పరి ష్కారానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ని సం ప్ర దించారు. ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జ రుగుతుందని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజాన్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు ముఖ్య అధికారిని కలవడానికి వచ్చిన బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని సంబంధిత పోలీస్ అధికారుల కు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమ స్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత న మ్మకం పెరుగుతుందని సూచిం చారు. ఎలాంటి సందర్భంలో నైనా జిల్లా పోలీసు యం త్రాం గం ప్రజల సేవలకై అందుబా టులో ఉంటూ విధులను నిర్వ ర్తిస్తుందని సూచించారు. అంది న ఫిర్యాదులలో కుటుంబ కల హాలు, భార్యాభర్తల సమస్య లు, పోలీస్ స్టేషన్ లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభా గం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించండి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్28,( ప్రజాజ్యోతి).** గ్రామ రెవెన్యూ సదస్సులను సమగ్రంగా, సమయానుసారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి, రెవెన్యూ సదస్సులు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేసారు. గతంలో నిర్వహించిన సదస్సులు, గుర్తించిన సమస్యల వివరాలను మండలాల వారీగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పంచాయితీలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి, భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే అన్ని మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. తహసిల్దార్లంతా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ, టార్పాలిన్స్, గన్ని బ్యాగ్స్ తదితర సౌకర్యాలు ఉండేలా పర్యవేక్షించాలన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాకు వర్ష సూచన ఉన్నందున, రైతులందరూ తమ ధాన్యాన్ని కాపాడుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సందర్శించి, చెరువుల ఎఫ్ టిఎల్ హద్దులను గుర్తించాలన్నారు. చెరువులు ఆక్రమణలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తగినంత ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. రెవెన్యూ భూ రికార్డులను స్కాన్ చేసి, డిజిటల్ రూపంలో భద్రపరచాలన్నారు. వేసవి నేపత్యంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు సవిత, స్వాతి, ఈడిఎం నదీమ్, తదితరులు పాల్గొన్నారు.



# రామకృష్ణ రావును కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శిగా బాధ్యతలు స్వీకరించను న్న కే. రామ కృష్ణారావుని బిజె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇచ్చోడ మాజీ జడ్పిటిసి స భ్యుడు అశోక్ ముస్తాపూరే కలిశారు.తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శిగా ప దవీ బాధ్యతలు స్వీకరించ ను న్న కే. రామకృష్ణారావుని సోమ వారం సాయంత్రం హైదరాబా దులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించా రు. ఈ సందర్భంగా అశోక్ ము స్తాపురే పాత జ్ఞాపకాలను నె మరేసుకున్నారు. రామ కృష్ణా రావు 2000 సంవత్సరం నుం చి 2002 వరకు ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్ గా విధు లు నిర్వహించారు. కే రామకృ ష్ణారావు రాష్ట్ర రాజధానికి అ తి దూరంలో ఉన్న గిరిజన జి ల్లా అయిన ఆదిలాబాద్ జిల్లా ను అభివృద్ధి పథంలో నడిపిం చిన రోజులను గుర్తు చేశారు. మరొక్కసారి అభివృద్ధి చేసే అ వకాశం రావడంతో శ్రీ కే రామ కృష్ణారావు ని, ఆదిలాబాద్ జి ల్లాను అభివృద్ధి చేయవలసిం దిగా ఈ సందర్భంగా కోరారు.





# ఆర్జీయూకేటి ఒప్పంద అధ్యాపకుల నిరవధిక సమ్మె

**బాసర ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** ఆర్జీయూకేటీ బాసరలో ఒప్పంద అధ్యాపకుల నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరుకుంది. విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ప్రధాన డిమాండ్తో గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మెను చేపడుతున్న విషయం విధితమే. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ 'సీఎం రెస్పాండ్' అనే అక్షరాలతో తమ నిరసనను తెలియజేశామన్నారు. విశ్వవిద్యాలయ స్థాపన నుండి 17 సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో చాలీచాలని జీతాలతో సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రధమ విధిగా భావించి విశ్వవిద్యాలయంలో పనిచేశామని తెలిపారు. గత ప్రభుత్వం విద్యా శాఖలో కొంతమందిని రెగ్యులరైజ్ చేసి యూనివర్సిటీలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను విస్మరించిందని దానిని ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. మా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కుమార్ డాక్టర్ వసంత బాబు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ మధుసూదన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నేతలు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షు లు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ జిల్లా కేం ద్రంలోని ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డితో కలిసి ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.



## కంది శ్రీనివాస రెడ్డి నివాసాన్ని సందర్శించిన ఉర్దూ అకాడమీ చైర్మన్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** జిల్లాలోని తాంసి మండల కేం ద్రంలో జరిగిన భూభారతి సద స్సుకు హాజరైన టీపీసీసీ ఉపా ధ్యక్షులు ఉర్దూ అకాడమీ చైర్మ న్ తాహెర్ బిన్ హందన్ కార్య క్రమం అనంతరం హస్నాపూర్ గ్రామంలోని కంది శ్రీనివాస రెడ్డి నివాసాన్ని సందర్శించారు. కం ది శ్రీనివాస రెడ్డి తో పాటు ఆ యన కుటుంబ సభ్యులు సా దర స్వాగతం పలికారు. కు టుంబ సభ్యులతో కలిసి చైర్మ న్ తేనీటి విందు స్వీకరించారు. అనంతరం తమ గ్రామానికి వ చ్చిన తాహెర్ బిన్ హందన్ ను గ్రామస్తులు మర్యాద పూ ర్వకంగా కలిశారు. ఈ కార్యక్ర మంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, హస్నాపూర్ గ్రామ స్తులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంప్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** పాఠశాలలో చదువుతున్న రెం డవ తరగతి నుండి పదవ తర గతి వరకు విద్యార్థిని విద్యార్థు లకు పోలీసులు మీకోసం లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వ ర్యంలో ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ము ఖ్యంగా నార్నూర్ దాది కూడా ప్రాంతాలలోని ఆదివాసి విద్యా ర్థిని విద్యార్థులు సమ్మర్ క్యాం పులో పాల్గొని వివిధ అంశాల లో నైపుణ్యాన్ని పొందవలసిం దిగా జిల్లా ఎస్పీ తెలిపారు. పా ఠశాల విద్యార్థులకు ఉదయం 7 గంటల నుండి 8:30 గంటల వరకు పోలీసు హెడ్ క్వార్టర్స్ అదిలాబాద్, ఇచ్చోడ, ఇంద్రవె ల్లి, నార్నూర్, పోలీస్ స్టేషన్ లో ఏక కాలంగా మే 1 నుండి 31 వరకు సమ్మర్ క్యాంప్ ఉచితం గా నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కనీసంగా రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు వరకు చదువుతున్న వి ద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపు లో పాల్గొనవలసిందిగా తెలిపా రు. పాల్గొనవలసిన విద్యార్థిని విద్యార్థులు దగ్గర్లో ఉన్న పోలీ స్ స్టేషన్ లో ఈనెల 30వ తేదీ లోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు లో పోలీ సులు విద్యార్థినీ విద్యార్థులకు కరాటే, యోగ, పిఈటి, వాలీ బాల్, కబడ్డీ, క్రీడాంశాలలో శిక్ష ణను అందించనున్నట్లు తెలి పారు. ఉత్సాహం ఉన్న విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొనవల సిందిగా సూచించారు. నాలు గు ప్రాంతాలలో నోడల్ అధికా రిగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెం కటి-(8712659961) ఉండ నున్నారని తెలిపారు.

### విధులలో ప్రతిభ కనబరిచిన వారికి

# తగిన సత్కారం లభిస్తుంది

**మాదక ద్రవ్యాలను పట్టుకున్న వారికి ప్రశంసా పత్రాన్ని అంద జేసిన జిల్లా ఎస్పీ**

**డిజిపి ద్వారా ప్రశంసాపత్రాన్ని, నగదు రివార్డును అందుకున్న కానిస్టేబుల్ గామ శ్రీనివాస్**

**జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** మాదకద్రవ్యాలను పట్టుకోవ డంలో, విధి నిర్వహణలో చా కచక్యంగా వ్యవహరిస్తూ మాద కద్రవ్యాలను నిర్మూలనకు దో హదపడుతున్న కానిస్టేబుల్ గామ శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అభి నందించారు. సోమవారం స్థాని క పోలీస్ ముఖ్య కార్యాలయం లో కానిస్టేబుల్ గామ శ్రీనివాస్ ను పిలిచి ప్రశంసా పత్రం అంద జేసి అభినందించారు. గామ శ్రీనివాస్ గత సంవత్సరం జిల్లా లో గంజాయి నిర్మూలనకు కృ షి చేయడం జరిగిందని, దాని కి రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి, లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారు ల చేతుల మీదుగా నగదు రి వార్డును అందుకోవడం జరి గిందని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ప్రోత్సహించి సిఫారసు చే సిన కారణంగా ఈ అవార్డు,ఈ ప్రశంస లభించిందని, గామ శ్రీనివాస్ తెలిపారు. సిబ్బంది ఇదేవిధంగా విధుల నిర్వాహన లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మాదక ద్రవ్యాలను అరికట్ట డంలో తన వంతు పాత్ర పోషి స్తూ ప్రజారక్షణలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరి చిన ప్రతి ఒక్కరిని గుర్తించి తగిన సత్కారం అందజేస్తామ ని,నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహి స్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.



# సీనియర్‌లకు త్వరలో పార్టీ పదవులు

మొదటి పేజీ తరువాయి...

యాత్రని మండలా ల్లో విస్తృతస్థాయిలో చేపట్టిన ట్టు ఆయన పేర్కొన్నారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగాన్ని పరి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్ర తి ఒక్కరిపై ఉందన్నారు. రా జ్యాంగ పరిరక్షణ ర్యాలీల ద్వా రా బిజెపి ప్రభుత్వం యొక్క కుట్రను ప్రజలకు తెలియజేశా మన్నారు.ఎన్నికల్లో సీట్ల కోసం కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా స్వామ్య హక్కుల కోసం పోరా డుతుందని ఆయన స్పష్టం చే శారు. అలాగే ఆదిలాబాద్ జి ల్లాకు ఎంతో చరిత్ర ఉందని, గొ ప్ప గొప్ప నాయకులకు ఆదిలా బాద్ జిల్లా పుట్టిల్లుగా ఉందని, అలాంటి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిఖచ్చితం గా మారు తుందన్నారు. జిల్లా లో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థా యి నుంచి ప్రక్షాళన చేసేందుకే జిల్లా విస్తృత స్థాయి సమావే శాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు అందులో భాగంగానే తమను ఇన్చార్జిలుగా ఇక్కడికి పంపిం చినట్టు స్పష్టం చేశారు. వచ్చే నెల మూడో తేదీ నుంచి 10వ తేదీ వరకు మండలాల అధ్య క్షులు ఎంపిక పూర్తి జరుగు తుందన్నారు. ప్రతి పదవికి మూడు పేర్లు పరిశీలనలోకి తీసుకొని నాయకులు, కార్యక ర్తల సూచనల ప్రకారం ఎంపిక ఎంపిక ప్రక్రియ జరుగుతుంద న్నారు. ఖచ్చితంగా ఆదిలాబా ద్ జిల్లాలో పార్టీకి పునర్ వైభ వం వస్తుందని ఆశాభావం వ్య క్తం చేశారు.పార్టీని నమ్మకుని పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్ప కుండా న్యాయం జరుగుతుం దని,పదవులు వెతుక్కుంటూ వస్తాయన్నారు. పార్టీని నమ్ము కున్న వారికి ఎప్పుడూ అన్యా యం జరగదన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రతి నాయకుడు, కా ర్యకర్త పార్టీ పట్ల న్యాయంగా వ్యవహరించాలన్నారు. నీతిగా పనిచేయాలన్నారు. పార్టీ సి ద్ధాంతాలకు అనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉంద న్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టాలన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు కార్యకర్త పనిచే యాలని ఆయన పిలుపు ని చ్చారు. అనంతరం టీపీసీసీ ప్ర ధాన కార్యదర్శి,పరిశీలకులు చిట్ల సత్యనారాయణ మాట్లా డుతూ జిల్లాలో పార్టీకి పునర్ వైభవం రావాలంటే బూతు స్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో పార్టీ ప్రక్షా ళన కోసమే విస్తృతస్థాయి స మావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పా ర్టీ పెద్దల ఆదేశానుసారం జిల్లా లో పార్టీని తిరిగి పటిష్ట స్థితికి చేర్చేందుకు ఈ కార్యక్రమానికి వచ్చినట్టు ఆయన తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నిక ల్లో ఎక్కువ సీట్లు సాధించడ మే లక్ష్యంగా ప్రతి నాయకుడు కార్యకర్త పని చేయాలని పిలు పునిచ్చారు. స్థానిక సంస్థల ఎ న్నికలు , జిల్లాలో పార్టీ పునర్ వైభవం కోసం పార్టీ ప్రక్షాళన చేపడుతుందన్నారు.ఇందుకోసం ప్రతి జిల్లాకు ఇద్దరు పరిశీ లకులను పార్టీ అధిష్టానం పం పినట్టు ఆయన తెలిపారు. కష్ట పడి పని చేసే కార్యకర్తలను పా ర్టీ ఎప్పటికైనా గుర్తిస్తుందని, ఓ పికగా పార్టీ కోసం పని చేయా లని ఆయన తెలిపారు. జిల్లా లోని అన్ని మండ లాలలో పద వులకు సమర్థులైనటువంటి కార్యకర్తల పేర్లను పరిశీలన లోకి తీసుకొని వాటిని అధిష్టా నానికి పంపు తామన్నారు. కా ర్యకర్తల రెక్కల కష్టమే తెలంగా ణలో ప్రజా పాలన కొనసాగటా నికి కారణమన్నారు. ఈ సమా వేశంలో పలువురు కార్యకర్తల అభిప్రాయాలు, ఆవేదనలు, సూచనలు, సలహాలు అన్ని కూడా పార్టీ అధిష్టానానికి నివే దిస్తామన్నారు. కేంద్రంలోని బి జెపి ప్రభుత్వం ఆదానీ, అంబా నీ లకు దేశ సంపదను దోచిపె డుతుందని విమర్శించారు. కు లం, మతం పేరుతో చిచ్చు పె డుతుందన్నారు.ఉన్న ఆస్తులు అమ్ముకుంటూ పాలన కొనసా గించే వీరు ప్రభుత్వాన్ని ఏం న డుపుతారన్నారు .ప్రతి వ్యక్తి ఖాతాలో 15 లక్షలు వేస్తానన్న మోడీ హామీ ఏమైందని నిలదీ శారు. భారత రాజ్యాంగాన్ని మార్చేసే కుట్ర బిజెపి చే స్తోంద



ని,అందుకే రాజ్యాంగ పరిరక్షణ కోసమే జై బీపు, జై భీమ్, యా త్రల ఉద్దేశం అన్నారు. రాజ్యాం గాన్ని మారుస్తామనడం రా జ్యాంగ రచన చేసిన అంబేద్క ర్ మహనీయున్ని అవమానిం చడం బిజెపి నైజం అన్నారు. ఓట్లు సాధించేందుకు, గెలిచేం దుకు బిజెపి ఎన్ని మా యమా టలు అని చెప్తుందన్నారు. ఇక నిన్నటి బిఆర్ఎస్ సభ గురించి ఆయన మాట్లాడుతూ వెయ్యి మంది కేసీఆర్ లు, వెయ్యి మంది కేటీఆర్ లు వచ్చినా కాంగ్రెస్ పార్టీని ఏమి చేయలే రన్నారు. మోసం చేయటం, మాట మార్చడం, కేసీఆర్ కు అలవాటన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తా అన్న కే సీఆర్ మాట ఏమైందని ప్రశ్నిం చారు. వేల కోట్లు వెనకేసుకుని ఫామ్ హౌస్ లో కూర్చున్నార న్నారు.దోచుకోవటం దాచుకోవ టమే టిఆర్ఎస్ పార్టీ నైజాం అ న్నారు. సభకు వచ్చిన జనాన్ని చూసి వారు సంబర పడుతు న్నారని, వారంతా డబ్బులు ఇచ్చి తెచ్చుకున్న ప్రజలని ఎద్దే వా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదన్నారు. ఎన్ని శక్తులేకమైన కాంగ్రెస్ పార్టీని ఏమి చేయలేదన్నారు. మరో 15 సంవత్సరాలు తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉం టుందన్నారు. మనస్పర్థలు, ప క్కనపెట్టి ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ కోసం పని చే యాలని ఆయన సూచించా రు. పేద బడుగు బలహీన వ ర్గాల సంక్షేమం కోసం పాటు పడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సభకు అధ్యక్షత వహించిన ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. తెలంగాణ ప్ర భుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలను పూర్తి స్థాయి లో ప్రజల్లోకి తీసుకుపోతున్నా మన్నారు. రానున్న స్థానిక సం స్థల ఎన్నికలే మన ముందున్న లక్ష్యమని, ఎట్టి పరిస్థితిలో అ నుకున్న దానికంటే ఎక్కువ సీట్లు సాధించాలన్నారు. మం డల, గ్రామ, బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, పార్టీ ని బలోపేతం చేయాలని పిలు పునిచ్చారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే లక్ష్యంగా ప్రతి ఒ క్కరు కష్టపడి పని చేయాల న్నారు. వచ్చే ఎన్నికలేవైనా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించేలా అంతా కలిసి కష్ట పడుదామని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు,మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్ , ఆత్రం సుగుణ,బోథ్, ఆసిఫాబాద్ అ సెంబ్లీ ఇంచార్జిలు ఆడె గజేంద ర్, శ్యాం నాయక్, డీసీసీబీ చై ర్మన్ అడ్డి భోజారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్ , టౌన్ ప్రెసిడెంట్ నగేష్, సీనియర్ కాం గ్రెస్ నాయకులు దిగంబర్ రా వు పాటిల్, కళ్యాణం రాజేశ్వ ర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆనం దరావు, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి , బాలూరి గోవర్ధన్ రెడ్డి , పసుల చంటి, ఉయిక ఇందిర, కొమరం కోటేశ్వర్ గి మ్మ సంతోష్ ,మాజీ కౌన్సిల ర్లు, పలు మండలాల అధ్యక్షు లు ముఖ్య నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డుకు ఎంపికైన అదిలాబాద్ జిల్లా ఆదివాసి గిరిజన స్వయం సహాయక సంఘం అధ్యక్షురాలు కొమరం బాగుబాయి

## హర్షం వ్యక్తం చేసిన ఆదిలాబాద్ జిల్లా ఆదిమ గిరిజనులు




**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం ఎక్స్ రోడ్ వద్ద ఉన్న కుమరం బాగూ భాయి జాతీ య స్థాయి అవార్డు కు ఎంపిక య్యారు. బాగు బాయి ప్రకృతి పరంగా అడవిలో సహజ సిద్ధం గా మానవ కృషి లేకుండా చె ట్టుకు కాస్తున్న ఇప్పపువ్వులో దాగి ఉన్న మహెూన్నతమైన అ భిరుచిని, పౌష్టికాహారంగా గు ర్తించి యావత్తు తెలంగాణ లో కానికి పరిచయం చేసిన కుమ రం బాగుబయిని సోమవారం మధ్యాహ్నం హైదరాబాదులో స్త్రీ శక్తి ఆర్గనైజేషన్ వారి ఆధ్వ ర్యంలో స్త్రీ శక్తి జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. ఇప్పపు వ్వు లడ్డు తయారీలో మంచి నైపుణ్యం కూడిన ప్రదర్శించి మహిళా లోకాలకు స్వయం స హాయక సంఘాలకు ఆదర్శం గా నిలిచి ఎందరో మందికి ఉ పాధిని అందిస్తూ ఎందరో మం ది రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇది ఒక మంచి బల వర్ధమైనటువంటి ఆహారంగా గుర్తింపు తెచ్చిన అదిలాబాద్ ఆదివాసి ముద్దుబిడ్డ కుమరం బాగు భాయ్ కృషిని అధికారు లు గుర్తించారు. స్త్రీ శక్తి నేషన ల్ అవార్డుకు ఎంపిక చేసి వారి కి అవార్డు ప్రదానం చేశారు. దీంతో అదిలాబాద్ జిల్లాకు ఇది ఎంతో గర్వకారణమని ఆదిమా ఆదివాసి మహిళా సంఘ సభ్యులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు.. ఈ అవార్డు ప్ర ధాన హెచ్ఐసీసీ నోబెల్ ట జరి గింది. అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా రా ష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసురి సీతక్క మాట్లా డుతూ ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల దట్టమైన అడవి ప్రాంతంలో ప్రకృతి సహజ సి ద్ధంగా లభించే ఇప్పపువ్వును సేకరిస్తూ వాటిలో ఉన్న పౌష్టికా హారాలను గుర్తించి ఇప్పప్పు ల డ్డు తయారు చేయడానికి కావ లసినటువంటి ముడి సరుకు లు ఆ లడ్డుని ఏవిధంగా త యారు చేయాలని, ఆ లడ్డు వల్లకాకలే లాభాలను పూర్తిస్థా యిలో అన్వేషించి ఆ లడ్డును తయారు చేసినటువంటి కొమ రం బాగుబయిని ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనుసురి సీతక్క అభినందించారు. ఈ ఇప్పపు లడ్డు వల్ల గర్భిణీ స్త్రీ లకు అంగన్వాడి పాఠశాల చ దువుకుని పిల్లలకు రక్తహీనత తో బాధపడే వారికి ఇది ఒక మంచి పౌష్టిక ఆహారంగా ఉప యోగపడుతుందని అన్నారు. ఇది ఆరోగ్యానికి మంచి పౌష్టి కారంగా న్యూట్రిషన్ గా రక్తహీ తను పెంచడంలో ఇప్పపు ల డ్డు చాలా కీలక పాత్ర వహిస్తుం దని అన్నారు. సీతక్క మాట్లా డుతూ మేము చిన్నతనములో వేయించుకొని రొట్టెలుగా చేసు కుని తినే వారమని కానీ ఇప్ప పూలో ఇటువంటి పోషక విలువ ఉంటాయని మాకు ఆ రోజుల్లో తెలియదని వారు గుర్తు చేశారు అంతేకాకుండా ఇప్పుడు మార్కెన సదుపాయం కొరకు హైదరాబాదులో నడిబొడ్డున స్టాల్ పెట్టడానికి శిల్పారామం ఏర్పాటు చేశామని ఇది కేవలం మహిళలకు చేసే ఉత్పత్తులను వస్తువులను పెట్టి మార్కెటింగ్ సదుపాయా లను మహిళలకు ఉచితంగా రెంట్ లేకుండా వారు ఉత్పత్తి చేసిన వస్తువులను అమ్ముకునే సదుపాయాలను కూడా ప్రభు త్వం కల్పిస్తుందని వారు అన్నా రు. ఈ నేషనల్ అవార్డు ను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా అసోసియేషన్ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధన్సూరి అనసూయ సీతక్క రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో దివ్య దేవరాజన్ చేతుల మీదుగా మిస్టర్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎస్ విఈపి ఏపీఎం లు శ్రీకాంత్ మాధవి రాష్ట్రస్థాయి నుంచి తదితర అధికారులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ జిల్లా జన వికాస జిల్లా సమాఖ్య కార్యవర్గం

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా జన వికాస జిల్లా సమాఖ్య నూతన కార్య వర్గం ఎన్నుకున్నారు. సోమ వారం మధ్యాహ్నం ఆదిలాబా ద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసి న నూతన కార్యవర్గ సభ్యుల ను ఎన్నుకున్నారు. ఆది లా బాద్ జిల్లా జన వికాస సమా ఖ్య అధ్యక్షురాలుగా సిరికొండ మండలానికి చెందిన మండల సమాఖ్య అధ్యక్షురాలు పి లక్ష్మి, ఇచ్చోడా మండలానికి చెందిన చంద్రోదయ మండల సమాఖ్య ఎమ్మెస్ అధ్యక్షురా లుగా ఉన్న రుద్రాను జిల్లా కా ర్యదర్శిగా, బేల మండల సమా ఖ్య అధ్యక్షురాలుగా ఉన్న మం జూషను కోశాధికారిగా ఎన్ను కున్నారు. కార్యవర్గ సభ్యులను కూడాఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ బ్యాంకు లింకే జీ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మీ నర సింహ స్వామి ఎన్నికల పరిశీ లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బైలా ప్రకారం నాం ప్రకార మే సోమవారం జన వికాస్ జిల్లా సమాఖ్య నూతన కార్య వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింద ని,ఈ నూతన కార్యవర్గానికి ఎన్నికైన సభ్యులు విధివిధానా లను వారు వివరించారు. గత మూడు సంవత్సరాల నుంచి జన వికాస జిల్లా సమైక్యకు వి శేషంగా సేవలు అందించిన పా త కార్యవర్గ సభ్యుల జిల్లా స మైక్యకు అందించిన సేవలు జి ల్లా సమైక్య అభివృద్ధి కోసం చే సిన పనులను వారి సేవలను గుర్తించి వారికి కూడా శాలువా తో సన్మానం చేసి వారికి వీడ్కో లు పలుకుతూ కొత్త కార్యవర్గా నికి స్వాగతం పలుకుతూ నూ తనంగా ఎన్నికైన అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారికి స న్మానించారు. కార్యవర్గ ఎన్నిక ప్రక్రియలో డిఆర్ ప్రాజెక్టు డైరెక్ట ర్ జాదవ్ గోవిందరావు,డిపిఎం బిట్ల గంగన్న, ఐబీ డీపీఎం హే మలత, ఫామ్ నాన్ ఫామ్ డి పిఎంలు వకుల, శోభ, ఐబి ఏ పిఎం కిరణ్ కుమార్, జిల్లా అకౌంటెంట్ ప్రవీణ్ అదిలాబాద్ జిల్లాలోని 17 మండలాల నుం చి వచ్చిన పాత మండల స మాఖ్య అధ్యక్షురాలు నూత నంగా ఎన్నికైన మండల అధ్య క్షురాలు తదితరులు పాల్గొన్నా రు.

## కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన లింగాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు




**కడెం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన ఐ రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇండోనేపాల్ కరాటే టోర్నమెంట్ లో కడెం మండలం లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ముద్దం సాహితీ, కసుల రక్షిత లు పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ మనోహర్ మాట్లాడుతూ బాలబాలికలకు ఆత్మ రక్షణ చాలా అవసరం అని, ఆకతాయిల ఆగడాలు, వేధింపులు, అత్యాచారాల నుంచి తమని తాము రక్షించుకోవాలంటే ఆత్మరక్షణ విద్య తప్పనిసరి అని అన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి ను లను పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.






## మాదకద్రవ్యాల వినియోగం, ర్యాగింగ్,

# ఈవ్ టీజింగ్ చేయడం చట్ట వ్యతిరేకం

### రిమ్స్ కళాశాల విద్యార్థులతో ర్యాగింగ్, డ్రగ్స్, మాదకద్రవ్యా లు, ఈవ్ టీజింగ్ లపై అవగా హన ఆదిలాబాద్ జిల్లా ను గంజా యి రహిత జిల్లాగా ఏర్పాటు కు కృషి చదువుతున్న వైద్య విద్యార్థు లు ఆదిలాబాద్ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలా ఎదగాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా లో ముఖ్య మైన ప్రభుత్వ ఆసుపత్రి రిమ్స్ కళాశాల లో చదువుతున్న వి ద్యార్థినీ, విద్యార్థులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఉన్నత చదు వులు అభ్యసించి ఆదిలాబాద్ జిల్లా కీర్తి ప్రతిష్టలను పెంపొం దించే విధంగా ఉండాలని ఆ కాంక్షించారు. వైద్య విద్యార్థుల లో ర్యాగింగ్ నిర్వహించడం చట్ట వ్యతిరేకమని, ర్యాగింగ్ చేయడం వల్ల సున్నిత మనస్త త్వం కలవారు దేశంలో ప్రాణా లు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశా రు. ఎట్టి పరిస్థితుల్లోనూ ర్యా గింగ్ ను ప్రోత్సహించకుండా ఉండాలని తెలిపారు. ర్యాగింగ్ పై ఎలాంటి ఫిర్యాదులు వచ్చి న చట్టపరమైన చర్యలు తీసు కుంటామని తెలియజేశారు. అ దేవిధంగా వైద్య విద్యార్థులు డ్ర గ్స్ కు గంజాయి లాంటి పదా ర్థాలకు అలవాటు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. ఆధునిక భారతదేశ అభివృద్ధి వైపు పయనించాలం టే మీలాంటి విద్యావంతులు ఎంతగానో దోహదపడతారని గుర్తు చేశారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ మాదక ద్రవ్యాలను సే వించకుండా వినియోగించకుం డా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా ఈవిటీజింగ్ పై వి ద్యార్థులకు అవగాహన కల్పిం చారు. మహిళలకు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ఆదిలాబాద్ షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సరైన సేవలను అందజేస్తుందని హామీ ఇచ్చారు. మహిళలు విద్యార్థినిలు ఎలాంటి అవస రం ఉన్నా ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలని తె లిపారు. ఈవిటీజింగ్ పై, ర్యా గింగ్ పై, మాదకద్రవ్యాల బారి న పడి విద్యార్థులు జీవితా ల ను కోల్పోయిన సంఘటనలు, విద్యార్థులకు గతంలో జరిగిన సంఘటనలను ఉదాహరణ లుగా తెలియజేస్తూ చైతన్య పరచారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, రెండో పట్టణ ఇన్స్పెక్ట ర్ సిహెచ్ కరుణాకర రావు, కళాశాల డైరెక్టర్ జై సింగ్ రా థోడ్, కళాశాల అధ్యాపకులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ పరిశీలకుల ఆధ్వర్యంలో రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థా యి సమావేశం అనంతరం హా జరైన అతిథులు, నేతలంతా క లిసి సోమవారం సాయంత్రం పట్టణంలో రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. దేశంలో ని మన రాజ్యాంగ సంస్థలను బలహీనపరచడానికి చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని నేతలు పిలుపునిచ్చారు. మ తతత్వ, విభజన, ప్రతీకార రాజకీయాల నుండి ప్రజల దృ ష్టిని మళ్లించడానికి మోడీ ప్ర భుత్వం ఏమైనా చేస్తుందని, దానిని కాంగ్రెస్ శ్రేణులు సమర్ద వంతంగా ఎదుర్కోవాలన్నారు. రాజ్యంగపరిరక్షణకై జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ చే పట్టారు.ఈ కార్యక్రమం పట్ల నే తలు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, పరిశీ లకులు తాహెర్ బిన్ హందన్, చిట్ల సత్యనారాణ,మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, ఏఐసీసీ సభ్యులు నరేష్ జా దవ్, ఆత్రం సుగుణ, ఆదిలా బాద్, బోథ్, ఆసిఫాబాద్ అసెం బ్లీ ఇంచార్జిలు కంది శ్రీనివాస రెడ్డి ,ఆడె గజేందర్, శ్యాం నా యక్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భో జారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూ పెల్లి శ్రీధర్ , టౌన్ ప్రెసిడెంట్ నగే ష్, సీనియర్ కాంగ్రెస్ నాయకు లు దిగంబర్ రావు పాటిల్, క ల్యాణం రాజేశ్వర్, ఎస్టీ సెల్ అ ధ్యక్షుడు ఆనందరావు, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, బా లూరి గోవర్ధన్ రెడ్డి, పసుల చం టి, ఉయిక ఇందిర, గిమ్మ సం తోష్ ,మాజీ కౌన్సిలర్లు, పలు మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.



## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ వాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ వినాయక్ నగర్, చున్నం బట్టి వాడ ప్రాంతాల ప్రజలు ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్నవారు ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించారు. శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించే ఇలాంటి దాడులను సహించేది లేదని స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూదరి సునీత ప్రభాకర్, దెబ్బటి శంకర్, నిమ్మతి శ్రీనివాస్, తుమ్మ శ్రీశైలం, జిట్ట శ్రీనివాస్, సంగ రాజమౌలి, దెబ్బటి లక్ష్మి, నిమ్మతి సుమ, పింగిలి సుధ, పార్వతి లక్ష్మి తదితర కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారింతా కొవ్వొత్తులు చేతబూని వీధుల్లో ప్రదర్శనగా తిరుగుతూ మృతులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాజంలో శాంతి సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

# భూభారతిని సద్వినియోగం చేసుకోండి

### తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడ మీ చైర్మన్ తాహెర్ బిన్ హందా న్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడ మీ చైర్మన్ తాహెర్ బిన్ హాందా న్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం కేంద్రం లో సోమవారం మద్యాహ్నం నిర్వ హించిన భూ భారతి చట్టం అ వగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తాహేర్ బిన్ సమ్దాన్ , అదన పు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, డిసిసిబి చైర్మన్ భోజారెడ్డి లు పాల్గొని ప్రసంగించారు.రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తాహర్ బిన్ హమ్దాన్ మాట్లాడుతూ ఈ భూ భారతి అవగాహన సదస్సు లో పాల్గొ న్నందుకు అదృష్టంగా భావిస్తు న్నాననీ ఆన్నారు.ఈ సంద ర్భంగా జిల్లా అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళుతున్నదని,అందుకు జిల్లా కలెక్టర్ అహర్నిశలు కష్టపడుతూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అందుకు జిల్లా టీమ్ ను చూసి గర్వపడుతున్నానని హర్షం వ్య క్తం చేశారు.భూ భారతి చట్టం పై రైతులు అవగాహన కల్పిం చుకొని అధికారులకు సహక రించాలని, మండల, గ్రామాల్లో అధికారులు పర్యవేక్షిస్తారని మీ సమస్యలకు పరిష్కరిస్తా రని తెలిపారు.రైతులు ఈ చ ట్టం పై పూర్తి అవగాహన చేసు కొని ఈ సదస్సులో చెప్పిన ప్ర తిదీ గ్రామాల్లోని ప్రజలకు తెలి యజేయాలని, పాంప్లెంట్స్ లో క్షుణ్ణంగా వివరాలు పొందుపర చడం జరిగిందనీ, మీరందరూ పాంప్లేంట్స్ చదవాలని, అర్థం కాని వాటి పై అధికారులతో నివృత్తి చేసుకోవాలని ఆన్నా రు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి చే అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ను ఉర్దూ అకాడ మీ ఛైర్మెన్ సన్మానించారు అనంతరం జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ భూ భారతి పోర్టల్ లో పొందు పరిచిన అంశాల పై అందరికీ తెలిసుండాలని ఆన్నారు.రైతులు సమర్పించిన పలు సమస్యల దరఖాస్తులను స్వీకరించి అక్కడికక్కడే కొన్ని సమస్యలకు పరిష్కారం చేశా రు.ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్వో లక్ష్మి, ఎంపిడిఓ, ఎంపిఓ , రైతులు, ప్రజా ప్రతినిధులు, తది తరులు పాల్గొన్నారు.

## చదువులలో జిల్లాకు ఏమైంది..?

### పాసైంది సగం కంటే కొంచమే ఎక్కువ..

### జిల్లాకు వచ్చింది ఎనకనుంచి ఎనిమిదో ర్యాంకు..!

### ఉత్తీర్ణత శాతం తగ్గడానికి కారకులు ఎవరు..?




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మంచిర్యాల జిల్లాకు ఏమైంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన ఫలితాలలో మన జిల్లాకు వచ్చింది 26వ స్థానం అంటే ఎనకనుంచి ఎనిమిదో ర్యాంకు అన్నమాట. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 54.48 ఉత్తీర్ణత శాతంతో 26వ స్థానాన్ని కైవసం చేసుకుంది. అంటే మొత్తం విద్యార్థులలో పాస్ అయింది సగం కంటే కొంచమే ఎక్కువ. ద్వితీయ సంవత్సరంలో 67.85 శాతంతో 21వ స్థానాన్ని సొంతం చేసుకుంది. ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో మాత్రం 77.13 శాతంతో తొమ్మిదవ స్థానాన్ని సాధించింది. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇంత తక్కువ ఉత్తీర్ణత సాధించడానికి కారకులు ఎవరు అనే ప్రశ్న తోపాటు అభివృద్ధిలో కూడా వెనుకబడిన జిల్లా కాదు సకల సౌకర్యాలు కలిగి ఉన్న జిల్లాలో అత్యల్ప ఉత్తీర్ణత శాతానికి కారణం ఏంటి అనే మరో ప్రశ్న అందరి మదిలో మెదులుతుంది.ఏది ఏమైనా విద్యార్థిని విద్యార్థుల శ్రద్ధతో కూడిన శ్రమకు తోడు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల తోడ్పాటే కాకుండా జిల్లా విద్యాధికారి తోపాటు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి నిరంతర పర్యవేక్షణ తో పాటు జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ కూడా మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్

**మందమర్రి, ఏప్రిల్ 28( ప్రజాజ్యోతి):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ నియమించారు. శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ వేదికగా సోమవారం జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ స్థాయిలో పనిచేస్తున్న ఏకైక సంఘమని 16 రాష్ట్రాల్లో విస్తరించిందని అన్నారు. దీనిలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీని నిర్మాణం చేసేందుకు కమిటీలు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఐడియాలజీ గ్రామ గ్రామాన తీసుకెళ్లేందుకు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్ ను నియమిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరు మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపెల్లి సతీష్, సీనియర్ నాయలు రాజన్న మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గోనగా జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియామకమైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలను ఇచ్చిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు ఎస్. వరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ను జిల్లాలో పటిష్టం చేసి భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ఎస్. సి, ఎస్. టి, బి. సీ, మైనారిటీల ఐఖ్యతకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: డీసీసీ అధ్యక్షులు



**వాంకిడి. ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ఇం6దిరనగర్ లో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ 5లక్షల రూపాయల సీసీ రోడ్ ను ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు సోమవారం ప్రారంభించడం జరిగింది. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ.టౌన్ అధ్యక్షులు అనిల్. యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, గ్రామ సెక్రటరీ శివకుమార్ కిషన్. సెల్ అధ్యక్షులు గణేష్, ఉప సర్పంచ్ పెంటూ. సోషల్ మీడియా దుర్గం సునీల్. సంతోష్ నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.